నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
సోమవారం 24 నవంబర్ 2025 పేజీలు 8





## డీసీసీ పీఠంపై వీడని
# ఉత్కంఠ..!



- అన్ని జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను ప్రకటించిన ఏఐసీసీ
- ఇంకా పెండింగ్‌లోనే రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి
- జిల్లా అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ
- చక్రం తిప్పుతున్న చల్లా నర్సింహారెడ్డి
- మళ్లీ తెరపైకి రాజిరెడ్డి పేరు?
- ఈ సారి మళ్లీ 'రెడ్డి' సామాజిక వర్గానికా? 'ఎస్సీ' కా?
- భీంభరత్‌కు మద్దతు తెలుపుతున్న పార్టీ శ్రేణులు
- అధిష్టానం చేతిలో ఆశావహుల భవిష్యత్తు

2 లో

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవీపై తీవ్ర ఉత్కంఠ నెకొంది. ఎప్పుడు లేనంతగా ఈ సారి అధ్యక్ష పదవీపై పోటీ ఏర్పడంతో హస్తం పార్టీ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారింది. ఎవరికి పగ్గాలు అప్పగించాలో తెలియని పరిస్థితి నెలకొంది. అందరిని కలుపుకుని పోయే సమర్థుడైన నాయకుడికి కోసం అన్వేషిస్తోంది.

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 23)

## అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనం నిర్మాణం..!



- రోడ్డుపైనే కంటైనర్ రూం, బాత్రూం నిర్మాణం
- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల తీవ్ర ఆగ్రహం

మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 23): మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో నియంత్రణలెరిగని నిర్మాణాలు పెచ్చరిల్లుతున్నాయి. ప్రజా రహదారిపై నేరుగా కబ్జా జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడంతో స్థానికులు

మిగతా 2లో

## గౌతపూర్‌లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

- ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ది చేస్తాం...
- కాంగ్రెస్ నాయకులు రామచంద్ర రెడ్డి, జె. నాగప్ప, ఆర్.మల్ రెడ్డి

2 లో



# ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సాంప్రదాయం

- జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 23) : ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సాంప్రదాయమని జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. జీవన్ జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సంఘానికి రూ.6.34 కోట్లు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ

మిగతా 2లో



మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

# డీసీసీ పీఠంపై వీడని ఉత్కంఠ..!

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 23) :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవీపై తీవ్ర ఉత్కంఠ నెకొంది. ఎప్పుడు లేనంతగా ఈ సారి అధ్యక్ష పదవీపై పోటీ ఏర్పడంతో హస్తం పార్టీ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారింది. ఎవరికి పగ్గాలు అప్పగించాలో తెలియని పరిస్థితి నెలకొంది. అందరిని కలుపుకుని పోయే సమర్థుడైన నాయకుడికి కోసం అన్వేషిస్తోంది. ఇప్పటి వరకు జిల్లా పగ్గాలు చేపట్టిన వారిలో రెడ్డి, బీసీ, మైనార్టి సామాజికి వర్గానికి చెందిన నేతలు ఉన్నారు. కానీ.. ఈ సారి ఎస్సీకి అప్పగించలనే డిమాండ్ పార్టీ శ్రేణుల్లో వ్యక్తమువుతోంది. తెలంగాణలోని అన్ని జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను నియమించినప్పటికీ.. రంగారెడ్డి జిల్లా డీసీసీ పీఠాన్ని పెండింగ్‌లో పెట్టింది. గత సారి కూడా ఇదే పరిస్థితి నెలకొంది. కొంత కాలం ప్రకటించకుండా పక్కన పెట్టి.. చివరకు రెండో సారి డీసీసీ పగ్గాలనుచల్లా నర్సింహారెడ్డికి అప్పగించింది. ఈ సారి డీసీసీ పీఠం కోసం తీవ్ర పోటీ ఉండటంతో ఎంపికపై పార్టీ అధిష్టానం ఆచితూచి వ్యవహరిస్తుంది. గతంలో ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నించి భంగపడిన నేతలు, అలాగే ఎమ్మెల్యే ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓటమి చెందిన అశావహులు సైతం డీసీసీ పీఠంపై ఆశలు పెట్టుకున్నారు. తమకే వస్తుందన్న నమ్మకంలో తేలియాడుతున్నారు. ఎవరికి వారు ఢిల్లీ స్థాయిలో పైరవీలు చేస్తున్నారు. 'రెడ్డి' సామాజిక వర్గానికి డీసీసీ పగ్గాలు కట్టబెట్టేందుకు అప్పగించే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్ష పదవిని ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ధారాసింగ్‌కు కట్టబెట్టగా మేడ్చల్ జిల్లాకు సంబంధించి డీసీసీ అధ్యక్ష పదవిని బీసీ సామాజికవర్గానికి చెందిన వజ్రేశ్ యాదవ్‌కు అప్పగించింది. రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవిని 'రెడ్డి' సామాజికి వర్గానికి ఇవ్వాలనే అలోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి కీలక నేతలు బంధు ప్రీతి ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది. వరంగల్‌జిల్లా జనగాం అసెంబ్లీ నియోజకవర్గం చెరియాల్ మండలం, వీరన్నపేటకు చెందిన రాజిరెడ్డి పేరు తెరపైకి వచ్చింది. రాజిరెడ్డి పేరును దాదాపు ఖరారు చేసినట్లు పార్టీలో మరోసారి ప్రచారం ఊపందుకుంది. రాజిరెడ్డికి అనుకూలంగా కొందరి నేతలను కూడగట్టుకుని డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి చక్రం తిప్పుతున్నట్లు పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు. స్థానికేతరుడు రాజిరెడ్డికి డీసీసీ పగ్గాలు అప్పగించరాదని కొందరు నేతలు సంతకాలు చేసి ఏఐసీసీకి ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన పార్టీ సీనియర్ నేత మల్‌రెడ్డి రాంరెడ్డికి డీసీసీ అధ్యక్ష పదవి కట్టబెడుతారనే ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడిని రాంరెడ్డికి ఇప్పటికే అధిష్టానం తెలంగాణ స్టేట్ రోడ్ డౌవలప్‌మెంట్ కార్పోరేషన్ పదవి కట్టబెట్టింది. రాంరెడ్డి సోదరుడైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి ఆశిస్తున్నాడు. మంత్రి వర్గ విస్తరణలో ఇతనికి మంతి పదవి దక్కలేదు. దీంతో ఇతని సోదరుడికి డీసీసీ పగ్గాలు అప్పగించి బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. బగంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఎమ్మెల్యే టికెట్ ఆశించింది. ఆమె డీసీసీ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. డీసీసీ రేసులో ఉన్న ముగ్గురు రెడ్డీలతో పాటు ఎస్సీ సామాజికి వర్గానికి చెందిన చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీంభరత్ డీసీసీ రేసులో ఉన్నాడు. ఎమ్మెల్యే ఎన్నికల్లో స్వల్ప మెజారిటతో ఓటమి చెందిన భీంభరత్ అప్పగించాలనే డిమాండ్ పార్టీలో వ్యక్తమవుతోంది. రంగారెడ్డి జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు డీసీసీ అధ్యక్ష పదవి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నేతకు దక్కలేదు. బీసీ, రెడ్డి సామాజికవ వర్గానికి చెందిన వారే పదవులను అనుభవించారు. ఈ సారి దళిత నేతకు డీసీసీ పగ్గాలు అప్పగించాలని దళితులు కోరుతున్నారు. డీసీసీ అధ్యక్ష పదవి రెడ్డి' కాగా లేక ఎస్సీ'కి దక్కుతుందా అనే ఉత్కంఠ నెలకొంది.

## అనుమతులకు విరుద్ధంగా

# బహుళ అంతస్తుల భవనం నిర్మాణం..!

**మొదటిపేజీ తరువాయి...**

తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్‌లోని కేఎల్ఆర్ వెంచర్ ప్రాంతంలో హైటెక్ స్కూల్ సమీపంలో ఒక ప్రైవేట్ రియల్ ఎస్టేట్ సంస్థ బహుళ అంతస్తుల భవనం నిర్మాణాన్ని చేపట్టింది. నిబంధనలు ఉల్లంఘిస్తూ సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణం కొనసాగించడమే కాకుండా, భవనం ముందు ఉన్న 40 ఫీట్ల రహదారిని కబ్జా చేసి కంటైనర్ రూం ఏర్పాటు చేసినట్లు స్థానికులు తెలిపారు. రూం పక్కనే బాత్రూం నిర్మించి, మున్సిపల్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లైనులో నేరుగా కలెక్షన్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. విషయంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "ప్రజలు నడిచే రహదారినే ఆక్రమణకు వదిలేయడం ఎలా సమంజసం?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డుపై ఏర్పాటు చేసిన కంటైనర్ రూం, బాత్రూం వెంటనే తొలగించి, రహదారిని ప్రజలకు తిరిగి అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు కఠినంగా వ్యవహరించి అక్రమాలకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

## ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం

# తెలంగాణ సాంప్రదాయం

**మొదటిపేజీ తరువాయి...**



మహిళా సంఘాలకు రూ. 6.34 కోట్ల చెక్కును అందజేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

108 జయంతి సందర్భంగా రాష్ట్రంలోని దాదాపు కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి పంపిణీకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 65లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 35 లక్షల చీరలు, మొత్తం కోటి చీరలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మహిళా సంఘాలు నిర్ణయించిన మోడల్ చీరలను పంపిణీకి ఎంపిక చేసినట్లు చెప్పారు. గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకుని ప్రతి మహిళకు చీరలు అందేలా చూడాలని తెలిపారు. మహిళలు ఐక్యంగా ఉండాలనే ఉద్దేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటిన్లు, పెట్రోల్‌బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునందిస్తూ, వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తుందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు లోపు ఉచిత కరెంట్, సన్నబియ్యం పంపిణీ, తదితర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగాలని, అన్ని రంగాల్లో ముందుండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయుఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ఆర్‌అండ్‌బి చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూధన్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గౌతపూర్‌లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ





**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్( నవంబర్ 23):** తెలంగాణ ప్రజా ప్రభుత్వ పాలనలో మహిళల అభివృద్ధికి, ఆర్థికంగా ఎదగడానికి తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు రామచంద్ర రెడ్డి, జె. నాగప్ప, ఆర్.మల్ రెడ్డి తెలిపారు.ఆదివారం తాండూరు మండలం గౌతాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో డ్వాక్రా గ్రూప్ మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు రామచంద్ర రెడ్డి, జె. నాగప్ప, ఆర్. మల్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజా ప్రభుత్వ పాలనలో మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి డ్వాక్రా గ్రూపు సభ్యులకు బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.మహిళలకు ఇందిరాగాంధీ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని మహిళలు గ్రామాలలో ఆర్థికంగా ఎదిగే విధంగా మహిళలకు ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమంగా పథకాలు ప్రవేశపెట్టి అందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ఉచిత బస్సు సౌకర్యం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్తు ఉచితంగా అందిస్తుందని అంతేకాకుండా సబ్సిడీపై గ్యాస్ ను అందిస్తుందని అన్నారు.

రైతులకు ఉచిత విద్యుత్ సబ్సిడీపై యంత్రాలను, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యాన్ని అందిస్తుందని తెలిపారు. రైతులు పండించిన వడ్లకు సన్నారకం బియ్యానికి 500 బోనస్ అందిస్తుందని అన్నారు. డ్వాక్రా గ్రూప్ మహిళలు వీటిని గ్రామంలో ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి, ఆర్.మైపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కొంపల్లి శ్రీనివాస్, జె.వెంకటేష్ ,డ్వాక్రా గ్రూప్ మహిళలు విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు పద్మమ్మ, మహిళలు పాల్గొన్నారు.

# బుద్లాపూర్, బ్రాహ్మణపల్లి గ్రామాలలో
# ఇందిరమ్మ చీరలు పంపిణీ



బుద్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.



బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో భాగంగా దోమ మండలపరిధిలో ని బుద్లాపూర్, బ్రాహ్మణపల్లి మహిళలకు ఇందిరమ్మ చీరలను కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ ఆవరణ ముందు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అందరి ఆడపడుచులకు ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఏకరూప చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆడపడుచుల అభివృద్ధి కోసం భాగంగా ఇంకాచాలా మునుముందు ఇంకా ఎన్నో కార్యక్రమాలనుచేపట్టడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని వారు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు అన్నింటిని చేపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోబుద్లాపూర్ కాంగ్రెస్ పార్టీనాయకులుసురేష్, నర్సప్ప, మాధవులు, శ్రీనివాస్, సుధాకర్, గోపాల్, రాజు, నర్సింలు, రాములు, దస్తగిరి, బ్రాహ్మణపల్లి గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు దేవమ్మ, వి ఓ ఏ నవనీత, యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి, పెంటయ్య,వెంకటయ్య, బోయ రవి, నర్సింలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వజ్రేష్ యాదవ్‌కు హార్దిక శుభాకాంక్షలు
### తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 23 ) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్‌కు ఆదివారం పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన సత్కారం అందించారు. మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకంగా కలిసి శాలువా కప్పి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ%ొ% వజ్రేష్ యాదవ్ నియామకం పార్టీలో శక్తిని పెంపొందిస్తుందని, జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి ఆయన నాయకత్వం దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు బద్రి హేమంత్, నాయకులు నరసింహులు గౌడ్, సహాదేవ్ గౌడ్, బద్దం మల్లికార్జున్ రెడ్డి, పొలాగోని కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్‌లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

- పార్టీకి కష్టపడిన వారికి కాంగ్రెస్ పార్టీ గుర్తించడం ఖాయం
- మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ రియాజ్



పెద్దెముల్‌లో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



టపాకులు కాలుస్తున్న అభిమానులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః** వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులుగా ధారాసింగ్ నియమితులు అవడంతో అదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండూరు-సంగారెడ్డి ప్రధాన రహదారిపై పెద్దేముల్ బస్టాండ్‌లో సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి జెజేలు కొట్టారు. టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకోని తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కష్టపడిన వారికి తప్పకుండా అధిష్టానం గుర్తింస్తుందన్నారు.దానికి నిదర్శనం ఢీసీసీ అధ్యక్షుడు దారాసింగ్ అన్నారు. పెద్దేముల్ మండలం అంటే కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటిదన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ రియాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గోపాలకృష్ణ, కోటపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ బుజ్జమ్మ,వికారాబాద్ జిల్లా మహిళ సంఘం మాజీ అధ్యక్షురాలు శోభరాణి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ప్రవీన్ కుమార్, ఫయాజ్, నల్లా వెంకటరెడ్డి, ముజీఫ్, నర్సిములు, షబీర్, మల్లెశం, ఎర్ర రవిందర్, విఠల్, సంజీవ్, రామప్పతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## ఇద్దరు స్నేహితుల మధ్య ఘర్షణ...
### యువకుడి ఆత్మహత్య

యాలాల మేజర్ న్యూస్:(నవంబర్ 23)



ఇద్దరు స్నేహితుల మధ్య ఏర్పడిన చిన్న గొడవ కారణంగా ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అగ్గనూరు గ్రామానికి చెందిన సమీరాఖాన్ (20),అరుణ్ గౌడ్ స్నేహితులు.శనివారం సాయంత్రం రాత్రి గ్రామశివారులోని నాగులకుంట వద్ద ఇద్దరు స్నేహితులు గొడవపడ్డారు.ఈ క్రమంలో అరుణ్ గౌడ్ సమీరుపై చేయి చేసుకొని అతని వద్ద ఉన్న బైక్ తీసుకొని ఇంటికి వెళ్లిపోయారు.దీనితో తీవ్ర మనస్తాపం చెందిన సమీర్ ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

## నూతన వధూవరులను
### ఆశీర్వదించిన ప్రముఖులు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 23): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కడుపోల మల్లేష్ తనయుడి వివాహానికి ప్రముఖులు హాజరై ఆశీర్వదించారు.ఆదివారం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకకు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్, మాజీ కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులు, బంధుమిత్రులు హాజరై నూతన వధూవరులు నరేష్- అనూషను ఆశీర్వదించారు.

**డాక్యుమెంట్ పోయినది**

నేను మిస్ చిరాగ్ శృతి, సుమారు 30 సంవత్సరాలు, తండ్రి మిస్టర్ చిరాగ్ శ్రీనివాస్ గౌడ్ వయోవృద్ధుడు, ఇంటి నెం. 1-77, మొయినాబాద్ గ్రామం, మొయినాబాద్ మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా 501504, తెలంగాణ. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ చేయబడిన నా ఒరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంట్స్... నెం. 15773/2019, తేదీ : 04-09-2019 అని నేను ప్రకటిస్తున్నాను. నేను 12-10-2025న మద్యాహ్నం 12.30 గంటలకు స్కూటీపై మొయినాబాద్ నుంచి మొహిదీపట్నంకు ప్రయాణిస్తు వెళ్తుండగా పైన పేర్కొన్న నా పత్రాన్ని పోగొట్టుకున్నాను. కావున అది ఎవరికైనా దొరికినచో ఈ క్రింద పేర్కొన్న సెల్ నెంబర్‌కు తెలియజేయగలరు.

సెల్ నెం. **9849977186**

# గొడుగుని పల్లిలో ఇందిరమ్మ చీరలు పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జ దశరథ్ రెడ్డి



**దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 23)ః** దోమ మండల పరిధిలోని గొడుగుని పల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలను పంపిణి చెయ్యడం జరిగింది. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు పెద్ద పీట వెయ్యడం జరిగిందని మహిళలకు ప్రతి ఒక్కరికి చీరలు ఇవ్వడం జరుగుతుంది అని స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జ దశరథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు రమాదేవి,బుక్ కీపర్ జె. నిరంజన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్నచేటి భీమయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్, ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుజ్జ రాజశేఖర్ రెడ్డి, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు వి.వెంకటమ్మ, గోగి సాయిలమ్మ, టీ.శ్రీనివాస్, సిఏచ్ మొగులయ్య, బాల్ రెడ్డి, పి.సాయిలు, సి.గోపాల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులలు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రిజర్వేషన్లు ఖరారు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఎట్టకేలకు ఖరారు అయ్యాయి. గత రెండేళ్ల నుంచి గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ఆశవాహులకు పంచాయతీ రిజర్వేషన్లు తారుమారు కావడంతో ఆశలు అవిరైపోయాయి. పోటీ చేయలనుకున్న అభ్యర్థులు రిజర్వేషన్లను చూసి నిరాశకు గురవుతున్నారు. చేవెళ్ల మండలంలో 25 పంచాయతీలకు 13 జనరల్, 6 బీసీ, 6 ఎస్సీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. తల్లారం, రేగడి ఘనాపూర్, మీర్జాగూడ, దేవరంపల్లి, ఈర్లపల్లి, గొల్లగూడ జనరల్ మహిళా, గుండాల, ఎనికేపల్లి, చన్‌వెల్లి, తంగడపల్లి,రావులపల్లి, కౌకుంట్ల, సింగప్పగూడ జనరల్, బస్తేపూర్, హస్తేపూర్, ఆలూరు బీసీ మహిళా, మూడిమ్యాల, కమ్మెట, గొల్లపల్లి బీసీ జనరల్, ఖానాపూర్, అల్లవాడ, కుమ్మెర ఎస్సీ, మహిళా, న్యాలట, అంతారం, నాంచేరి ఎస్సీ జనరల్ స్థానాలకు రిజర్వేన్లు ఖరారయ్యాయని ఆర్డీవో చంద్రకళ తెలిపారు.



గ్రామ పంచాయతీ కార్యాలయం

# దేశాన్ని రణనినాదంలా నడిపించిన గేయం వందేమాతరం

**▶▶ అందెల శ్రీరాములు యాదవ్ ▶▶ వందేమాతరం గేయాన్ని ఆలపించిన విద్యార్థులు**



మహేశ్వరం,మేజర్‌న్యూస్9నవంబరు23): భారత స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం గేయం క శ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రణనినాదంలా నడిపించిందని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. వందేమాతరం జాతీయ గీతం 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, తెలంగాణ భారతీయ జనతా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మహేశ్వరం మండల అధ్యక్షులు యాదీష్ ఆధ్వర్యంలో మహేశ్వరం మండలంలోని మన్సాన్ పల్లి చౌరస్తాలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులతో వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ "వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణనిచ్చిన మహోగ్ర గీతం అని 150 ఏళ్ల తర్వాత కూడా అదే స్ఫూర్తిని నేటి యువతలో నింపే శక్తి దీనిలో ఉందని కొనియాడారు. జాతీయత, దేశభక్తి భావాలను బలోపేతం చేయడానికి బీజేపీ ప్రతిస్థాయిలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది," అని పేర్కొన్నారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాఠశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను, పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, మునావత్ దేవేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లేష్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మీ పిల్లల చదువు కోసం అహర్నిశలు శ్రమిస్తా, వారి మంచి భవిష్యత్తు కోసం బాటలు వేస్తా..

**● నందివనపర్తి మహిళలకు తన ఉదేశ్యం వివరిస్తున్న గోరటి వెంకటేశం.. ● సర్పంచ్ అభ్యర్థి గా పోటీ లో ఉన్న, ఓటు వేసి ఆశీస్సులు అందిచండి...**

యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 23): యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్నట్లు, తనను సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామం లోని పిల్లలను విద్యావంతులుగా చేసి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని హామీ ఇస్తూ, గ్రామంలోని మహిళలకు తన ఉద్దేశాన్ని గోరటి వెంకటేశం తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం రోజు గ్రామంలోని పలు వీధుల్లో గోరటి వెంకటేశం సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యేకంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ఈరోజుల్లో చదువు విలువ అందరికీ బాగా తెలుసునని, పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో కష్టాలు పడి వారిని చదివిపిస్తున్నామని, అలాంటి చదువు విషయంలో గ్రామంలో చదువుతున్న ప్రతి విద్యార్థి పై తాను ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, రాబోవు వారి భవిష్యత్తు మెరుగుపరచడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల కోసం కుట్టుమిషన్లు, ఎంబ్రాయిడరీ, బ్యూటీ పార్లర్, ప్రైవేట్ కంపెనీల్లో ఉపాధి అవకాశాలను పొందడానికి ప్రత్యేకమైన ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటుచేసి శిక్షణ ఇప్పించి, మహిళల భవిష్యత్తు కోసం పనిచేస్తానని తెలిపారు. నిరుద్యోగ యువత కోసం వారికి అవసరమైన చదువు, ఉద్యోగ అవకాశం, క్రీడల్లో రాణించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకుంటానని, కంప్యూటర్ విద్యపై అవగాహన పెంచడానికి, పెద్ద పెద్ద ఉద్యోగాలు



సంపాదించడానికి అవసరమైన మెటీరియల్స్, కంప్యూటర్స్, ప్రత్యేకమైన శిక్షణ తరగతులు ఏర్పాటు చేయిస్తానని వివరించారు. గ్రామంలో విద్యార్థుల కోసం ప్రత్యేకమైన ట్యూషన్ వ్యవస్థను తీసుకువస్తానని, అందుకోసం నిరంతరం శక్తికి మించి శ్రమిస్తానని పేర్కొన్నారు. అనంతరం రాబోవు సర్పంచ్ ఎన్నికల్లో తనకు ఓటు వేయాలని నంది వనపర్తి గ్రామ ప్రజలను కోరుతూ, అందరి ఆశీస్సులు తన పై ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# లార్డ్స్ స్కూల్స్.. జిల్లెలగూడలో ఎల్‌జీబిటీ క్యూ, అవగాహన కార్యక్రమం

**"జెండర్ డైవర్సిటీ... సమానత్వం పై ముకుంద మాల పాఠాలు"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 23):జిల్లెలగూడలోని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఆదివారం ఎల్ జీ బి టీ క్యూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఎల్ జీ బి టీ క్యు ం కార్యకర్త, క్వీర్ బంధు పేరెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకురాలు ముకుంద మాల (మాల ముకుంద మన్నెం) ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులతో ప్రత్యేక ఇంటరాక్షన్ సెషన్ నిర్వహించారు.

సెషన్‌లో ముకుంద మాల జెండర్ డైవర్సిటీ (లింగ వైవిధ్యం), నాన్%–%బైనరీ (రెండు లింగాలకు మాత్రమే పరిమితం కాని) గుర్తింపు, ఎల్ జీ బి టీ క్యూ ం వ్యక్తుల హక్కులు చట్టాలు వంటి అంశాలను వివరించారు. అదేవిధంగా హార్ట్ %–% హార్మోన్ రీప్లేస్‌మెంట్ ట్రీట్‌మెంట్ గురించి స్పష్టంగా అవగాహన కల్పించారు. భిన్న లింగ భావాలు, వ్యక్తిత్వాలు, వాటి సామాజిక ప్రాముఖ్యతపై కూడా ఉపాధ్యాయులకు విశ్లేషణాత్మకంగా చెప్పారు. పాఠశాలల్లో ప్రతి విద్యార్థి పట్ల అంగీకారం , సమానత్వం, సురక్షిత వాతావరణం కల్పించడం అత్యంత అవసరమని ఆమె సూచించారు. విద్యార్థులను అర్థం చేసుకోవడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, సరైన మార్గదర్శకత్వం పాఠశాలలు మరింత సమానతతో కూడిన వాతావరణాన్ని నిర్మించగలవని వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సందేహాలను అడిగి, ముకుంద మాల సమాధానాల అనేక విషయాలను తెలుసుకున్నారు. ఆమె అనుభవాలు, ఉదాహరణలు ఉపాధ్యాయుల్లో సమాజపట్ల బాధ్యత, అంగీకారం, అవగాహనను మరింత పెంపొందించాయని వారుఅభిప్రాయపడ్డారు.

పాఠశాల నిర్వహణ ఈ కార్యక్రమాన్ని శ్లాఘిస్తూ, భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు సామాజిక మరియు శిక్షణాత్మక కార్యక్రమాలను నిరంతరం నిర్వహించనున్నట్లు ప్రకటించారు.



# కందుకూరు మండల సర్పంచ్‌ల రిజర్వేషన్లు




కందుకూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 23): రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సర్పంచ్ రిజర్వేషన్లను ప్రకటించారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి లాటరీ పద్ధతితో రిజర్వేషన్లు ప్రకటించారు. మండలంలో 35 గ్రామ పంచాయతీలకు గాను ఎస్సీ (8), ఎస్టీ (5), బీసీ (6), జనరల్ (16) రిజర్వేషన్లుగా ప్రకటించారు. గతంలో తీసిన రిజర్వేషన్లలో బీసీల పర్సంటేజీని తొలగించి ఆ స్థానంలో జనరల్‌కు కేటాయించారు.

:గ్రామాల వారిగా రిజర్వేషన్లు:–

ఎస్సీ:కొత్తూరు (ఎస్సీ జనరల్),గూడూరు (ఎస్సీ మహిళ),తిమ్మాపూరు (ఎస్సీ మహిళ),ముచ్చర్ల (ఎస్సీ మహిళ),రాచులూరు (ఎస్సీ మహిళ), ఆకులమైలారం ( ఎస్సీ జనరల్) ధన్నారం ( ఎస్సీ జనరల్),దెబ్బడగూడ (ఎస్సీ జనరల్) మొత్తం=8

ఎస్టీ:– బేగరికంచ(ఎస్టీ జనరల్),అన్నోజిగూడ (ఎస్టీ జనరల్),పెద్దమ్మతండా(ఎస్టీ మహిళా),దావూద్‌గూడ తండ(ఎస్టీ జనరల్), దాసర్లపల్లి తండా( ఎస్టీ మహిళా) మొత్తం=5

బీసీ:–మీర్‌ఖాన్‌పేట్ (బీసీ జనరల్),గుమ్మడవెల్లి (బీసీ జనరల్),బైరాగిగూడ(బీసీ జనరల్)అగర్‌మియాగూడ( బీసీ మహిళా),సాయిరెడ్డిగూడ( బీసీ మహిళ), బేగంపేట్( బీసీ మహిళా) మొత్తం=6

జనరల్ స్థానాలు: బాచుపల్లి(జనరల్ మహిళా),చిప్పలపల్లి(జనరల్ మహిళా), దాసర్లపల్లి (జనరల్),జబ్బార్‌గూడ(జనరల్), జైత్వారం(జనరల్), కందుకూరు (జనరల్), కటికపల్లి(జనరల్)కొలనుగూడ(జనరల్) కొత్తగూడ (జనరల్ మహిళా),లేమూరు(జనరల్),మాదాపూర్(జనరల్ మహిళా), మురళీనగర్ (జనరల్ మహిళా),నేదునూరు (జనరల్ మహిళా),పులిమామిడి( జనరల్),సరస్వతిగూడ (జనరల్ మహిళా),సార్లరావులపల్లి (జనరల్)లను (మొత్తం 16)లను ప్రక టించారు. 35 గ్రామ పంచాయతీలలో 312 వార్డులు ఉన్నాయి.

# పొంగుతున్న డ్రైనేజీ పట్టించుకోని అధికారులు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 23):జల్ పల్లి మున్సిపాలిటీ బృందావన కాలనీలో డ్రైనేజీ నీరు గత నెల రోజుల నుంచి రోడ్డుపై పారుతున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. తమ కాలనీలో డ్రైనేజీ లైన్లు ఉన్న మరమ్మత్తులు చేయడానికి కూడా మున్సిపల్ అధికారులు చొరవ చూపడం లేదని శ్రీరామ కాలనీ బిజెపి నాయకులు షేర్ సింగ్ యోగి, స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు ఆస్తి పన్ను సమయానికి వసూలు చేయడానికి ఉన్న ఆసక్తి, ప్రజల సమస్యలపై లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా షేర్ సింగ్ యోగి, స్థానిక ప్రజలు మాట్లాడుతూ. శ్రీరామ కాలనీలో బృందావన కాలనీ ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న ఇక్కడి సమస్యలు మాత్రం ఎక్కడి వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉందని అన్నారు. నగర శివారు ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్న, నగరానికి కూతవేటు దూరంలో ఉన్న శ్రీరామ కాలనీ మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలో అధికారులు తమకు నచ్చిన చోట అభివృద్ధి పనులు చేపడుతున్నారే తప్ప, తమ కాలనీ సమస్యలను పట్టించుకోవడంలేదని బాధపడుతున్నారు. డ్రైనేజీ సమస్యతో స్థానికంగా ఉన్న ప్రజలు దోమల బాధతో వృద్ధులు, చిన్నారులు రోగాల బారిన పడుతున్నారని, కనీసం వీధిలో ప్రయాణం చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ బృందావన కాలనీలో ఉన్న డ్రైనేజీ సమస్యలను అధికారులు పట్టించుకోని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే పేద ప్రజలకు మేలు

● మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్





**శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 23):** ప్రజా ప్రభుత్వంలోనే లక్షలాది పేద కుటుంబాలకు మేలు చేకూరుతుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దమర్రి గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ పూజ కార్యక్రమంలో ఆదివారం పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ తో కలిసి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

నూతనంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వజ్రేష్ యాదవ్ ను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ: ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పథకాలను అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు లేని పేద కుటుంబాలకు భారీగా లబ్ధి చేరుతుందని తెలిపారు. ప్రతి అర్హుడికి ఇండ్లను అందించేందుకు కాంగ్రెస్ కట్టుబడి పనిచేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మూడు చింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీల అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, తుంకి రమేష్, సీనియర్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి, బండి జగన్నాథం, గుర్రం బస్వా రెడ్డి, నేమురి విష్ణు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, ఉద్దెమర్రి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గింజ కొనుగోలు చేస్తాం...

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- ప్రభుత్వం మద్దతు ధరకు వరి దాన్యం కొనుగోలు చేస్తుంది.
- కోటపల్లి ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ ఆంజయ్య - నారాయణరెడ్డి




**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 23):** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ... ప్రభుత్వం మద్దతు ధరకు వరి దాన్యం కొనుగోలు చేస్తుందని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి అన్నారు. అదివారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో తాండూరు డీసీఎంఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆంజయ్య, నారాయణరెడ్డిలు మాట్లాడు తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతుల మోలు కోసం ఆనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. పంటకు మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం మండలంలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రూ.2389లకు దొడ్డు వడ్లు ఖరీదు చేయగా, రూ.2369 మరియు బోనస్‌తో సన్న వడ్లు ఖరీదు చేయడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతల్లో డబ్బులు జమచేయడం జరుగుతుంద న్నారు. వరి పంటలు సాగుచేసిన రైతులకు మద్దతు ధరలు లభించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మండలంలో డీసీఎంఎస్, మండల సమైఖ్య అధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు డీసీఎంఎస్ మేనేజర్ సలాం , పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్, మండల కో-ఆక్షన్ మాజీ సభ్యుడు నషీర్, గాజీపూర్ మాజీ ఉప సర్పంచ్ లాల్‌రెడ్డి, రైతులు విష్ణువర్ధన్‌రెడ్డి, బిచ్చన్న ,కచ్చి వహీద్, ఏసుతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# శివారెడ్డిపల్లి, బొంపల్లిలో ఇందిరమ్మ చీరలు పంపిణీ



దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 23): దోమ మండలపరిధిలోని శివారెడ్డి పల్లి, బోంపల్లి గ్రామలలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ. తామన్నగారి రామ్మోహన్ రెడ్డి ఆదే శానుసారంగా మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ రాజ్యం ఇందిరమ్మ చీరలు మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పకుండా కార్యక్రమాలు చేసి చూపెడుతుంది మహిళలు ఇందిరమ్మ చీరలు చూసి చాలా చక్కగా బాగా ఉన్నాయి అని తెలుపుకుంటూ ఆనందంతో ఉన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి ప్రత్యేకంగా మహిళా సంఘాల సభ్యులు మహిళలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి.అనంతరెడ్డి,మాజీ సర్పంచ్ టి, నరేందర్ రెడ్డి, దోమ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వి ఓ ఏ అనురాధ,సాహెబ్ ఖాన్, కారోబార్ కిష్టయ్య,గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు సత్తెమ్మ, బొంపల్లి మహిళా సంఘం అధ్యక్షురాలు నసీమ, వి ఓ ఏ లు జ్యోతి, అరిఫా,సీసీ అంజమ్మ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాకొండఅంతిరెడ్డి, బోయిని చంద్రశేఖర్ ,రాము,హైమద్, కోళ్ల సురేష్, బషీర్ , రమేష్, మహేష్, కృష్ణ,ప్రభు, రమేష్ గ్రామ మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వజ్రేష్ యాదవ్‌కు కీసర గ్రామ నేతల శుభాకాంక్షలు...



**కీసర, మేజర్ న్యూస్ (నవంబర్, 23)** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా తోటకూర వజ్రేష్ యాదవ్ నియమితులైన సందర్భంగా కీసర గ్రామ నాయకులు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామ కాంగ్రేస్ నాయకులు రామిడి విజయకుమార్ రెడ్డి,జూపల్లి రవీందర్, ముద్దం వెంకటేష్ యాదవ్, రెడ్డ బోయిన ప్రవీణ్ ముదిరాజ్, దొంతోజీ వెంకటేష్ చారిలు కలిసి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను అభినందించారు. పార్టీ బలోపేతానికి వజ్రేష్ యాదవ్ నాయకత్వం ఉపయోగపడుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు.

## రాకొండలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 23):** దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదే శానుసారంగా మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ రాజ్యం ఇందిరమ్మ చీరలు మహిళా సంఘాల గ్రూప్ సభ్యులకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పకుండా కార్యక్రమాలు చేసి చూపెడుతుంది మహిళలు ఇందిరమ్మ చీరలు చూసి చాలా చక్కగా బాగా ఉన్నాయి అని తెలుపుకుంటూ ఆనందంతో ఉన్నారు.ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి ప్రత్యేకంగా మహిళా సంఘాల సభ్యులు మహిళలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చాపల వెంకటయ్య, చాపల లక్ష్మయ్య, రాకొండ గ్రామ కమిటీ అధ్యక్షులు మజ్జిగ వెంకటయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొత్త చంద్రయ్య, చాపల శ్రీనివాస్, కొత్త అంజిలయ్య, పిల్లి .వెంకటయ్య, బుక్ కీపర్ కొత్త వెంకటయ్య, మహిళా సంఘాల సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

## వజ్రేష్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన... మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్



శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబర్, 23) మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కొత్త జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తోటకూర వజ్రేష్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్. ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా నాగేష్ యాదవ్ మాట్లాడుతూ, "వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరాలని కోరుకుంటున్నాను. రాబోయే రోజుల్లో మీరు మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను," అన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 23) బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఆదివారం ఆమనగల్లు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి పక్కన బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ ను రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర గురుకులాల కార్యదర్శిగా పనిచేసి పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు నిరంతరం కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జ్యోతయ్య, నిరంజన్ గౌడ్, వసుపుల సాయిలు, శ్రీను నాయక్, నాగిళ్ల జగన్, వెంకటేష్, కొమ్ము ప్రసాద్, విక్రమ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు కాలనీలలో టియుఎఫ్ ఐడిసి చైర్మన్ చల్లా పర్యటన

- "సీ సీ రోడ్లు.. డ్రైనేజీ అవసరాలపై సమగ్ర స్థాయిలో పరిశీలన"
- "మీర్ పేట్లో కాలనీల అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర చైర్మన్ ఫీల్డ్ విజిట్"





బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 23): తెలంగాణ రాష్ట్ర టి యు ఎఫ్ ఐ డి సి కార్పొరేషన్ చైర్మన్ మీర్ పేట్ పలు కాలనీలలో పర్యటించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర టి యు ఎఫ్ ఐ డి సి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి , మున్సిపల్ కమిషనర్ ఎ. నాగమణి తో కలిసి శనివారం ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. వివిధ కాలనీల అధ్యక్షులు ఇంతకు ముందు సమర్పించిన వినతిపత్రాల మేరకు, స్థానిక ప్రజల సమస్యలను పరిశీలించేందుకు ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ, అయోధ్యనగర్ కాలనీ, ఎంఎల్ఆర్ కాలనీ, తిరుమల ఎంక్లేవ్, అనురాగ్ నగర్, శ్రీ లక్ష్మీనరసింహాస్వామి కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి ప్రాంతంలో సీసీ రోడ్లు అవసరమైన చోట్లు, అలాగే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. ప్రజలకు మెరుగైన ప్రాథమిక సౌకర్యాలు అందేలా అవసరమైన చర్యలు వెంటనే ప్రారంభిస్తామని చైర్మన్ నరసింహారెడ్డి హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో శర్మ, మల్లేష్, మీర్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సిబ్బంది కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ బావోజు సిద్ధేశ్వర చారి, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం లక్ష్మారెడ్డి దశదిన కర్మలో పారిజాతతో పాటు నాయకుల నివాళి



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 23):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన కీ.శే గుర్రం లక్ష్మారెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో హాజరైన అతిధులు ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుకలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు ప్రత్యక్షమై నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, ఐలమనీ, శ్రీనివాస్ గౌడ్, జెల్ల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పి, గుర్రం లక్ష్మారెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.

# చౌదరి గూడెం మండలములో సర్పంచ్ పదవి ఆశించిన వారికి రిజర్వేషన్లు తారుమారు

- సర్పంచ్ లరిజర్ వేశన్లు తమకు అనుకూలంగా లేక అభ్యర్థుల అవేదన - మరో వైపు వార్డు మెంబర్లు కూడా దక్కని వైనం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు 23): ఆదివారం నాడు ఉదయం స్థానిక ఎం పి డి ఓ. కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన వార్డు సభ్యుల మేల్ పిమెల్ రిజర్వేషన్ గురించి మండల పరిధిలోని అన్ని పార్టీల నాయకుల తో సమావేశం ఏర్పాటు చేసి వారి సమక్షంలో వార్డు సభ్యుల కు, స్త్రీ పురుషుల ను లాటరీ పద్ధతిలో ఎంపిక చేసిన మని స్థానిక ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి హన్మంతు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలి వేంద్రం పల్లి రాజు, బి జే పి పార్టీ అధ్యక్షుడు రాజు, ప్రమోద్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్, బి ఎస్ పి అద్యక్షులు చెన్నయ్య, సి పి ఐ, సి పి ఎం. నాయకులు తదితర నాయకులు పాల్గొన్నట్లు ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు.



# విజయలక్ష్మికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు

"ప్రజా ప్రతినిధులు, ఇంటి యజమాన్యం భూమిపూజతో ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం"



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 23):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద, ప్రతి అర్హతా పేద కుటుంబానికి గృహ సహాయం చర్యలు చేపడుతోందిని ప్రజా ప్రతినిధులు అన్నారు. ఈ క్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్, బాలాపూర్ పాత గ్రామానికి చెందిన జొన్నాడ విజయలక్ష్మికి ఇల్లు మంజూరు కావడంతో, శనివారం ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో ఇల్లు నిర్మాణ భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ మాజీ కార్పొరేటర్ అభ్యర్థి బాల్ నింగని జంగయ్య, మహేశ్వరం నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, నీరుడి శ్రీరాములు, డివిజన్ ఆఫీసర్ రమేష్, స్థానిక నాయకులు బొర్రా రమేష్, బొర్రా రవికుమార్, జొన్నాడ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు.

## దేవాలయ మంటపానికి దాతల ఆర్థిక సహాయం



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): కేశంపేట మండలం కొత్తపేటలోని శ్రీసిద్ధి రామలింగేశ్వరస్వామి దేవాలయ మంటప నిర్మాణానికి దాతలు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలో దేవాలయ మండప నిర్మాణానికి గ్రామ మాజీ సర్పంచ్ కామ్లికార్ నవీన్‌కుమార్, మాజీ ఎంపిటిసి మల్లేష్‌యాదవ్‌లు సంయుక్తంగా 50 వేలు అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన దాతలను గ్రామస్తులు అభినందించారు. మండల మాజీ కోఆప్షన్ మెంబర్ జమాల్‌ఖాన్, బీఆర్ఎస్ నాయకులు జగన్‌రెడ్డి, గణేష్‌గౌడ్, దేవాలయ కమిటి సభ్యులు అంజయ్య, సాయిలు, జంగయ్య, అంజయ్య, గ్రామస్తులు రాజు, కృష్ణ, భాను, గణేష్, నరేందర్, శ్రీను, యాదయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్లికి పుస్తెమెట్టెలు దానం



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామానికి చెందిన వడ్డే పోచమ్మ-సత్యయ్యల కూతురు వైశాలి పెళ్లికి గ్రామ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి తన తల్లిదండ్రులు విజయలక్ష్మి-బాల్‌రెడ్డి చేతుల మీదుగా ఆదివారం పుస్తెమెట్టెలు దానం చేశారు. నిరుపేద అమ్మాయి పెళ్లికి పుస్తెమెట్టెలు దానం చేసిన విష్ణువర్ధన్‌రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్లాటి శ్రీనయ్య, శేఖర్, కృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, హన్మయ్యలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 23) ఆమనగల్లు మండలంలోని చెన్నకేశవ కాలనీ ప్రాథమిక పాఠశాల అంగన్వాడి విద్యార్థులకు, మధ్యాహ్న భోజనం చేసేందుకు 60 ప్లేట్లను గ్రీన్ మేకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ కుమార్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు పది లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు వివరించారు. అదేవిధంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అసోసియేషన్ 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్లేట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వివరించారు.కార్యక్రమంలో కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు సురేష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, లక్ష్మణ్, అలివేలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు...

డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్







**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 23):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల ఆర్థికంగా ఎదగడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నట్లు డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్ అన్నారు. ఆదివారం తాండూరు మండల పరిధిలోని మల్కాపూర్, కొత్తలాపూర్ ,సంగం కలాన్ గ్రామాలలో డ్వాక్రా గ్రూప్ మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ....మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు.

ఎలాంటి విమర్శలకు ఆస్కారం లేకుండా, తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.

కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని, భవిష్యత్ తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని హితువు పలికారు.

మహిళలకు ఉచిత బస్సు ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వప్రసాద్, ఐకెపి ఏపిఎం బాలయ్య, పంచాయతీ కార్యదర్శి బల్రాజ్, సాయిలు పండరి కోతి గోపాల్, బోయిని నరసింహులు, మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# కొత్త విత్తన చట్టంపై రైతులు సూచనలు ఇవ్వాలి

- జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ
- రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ముందడుగు వేయాలి
- సమాఖ్య అధ్యక్షుడు ముద్దం సంజీవ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(నవంబర్,23):**
కేంద్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టనున్న కొత్త విత్తన చట్టం ముసాయిదాపై రైతులు క్షుణ్ణంగా అధ్యయనం చేసి తమ సూచనలు తప్పనిసరిగా తెలియ జేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రకళ కోరారు. శనివారం మేడ్చల్ కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో జిల్లా రైతు సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడు తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ మాట్లాడుతూ,.. ప్రస్తుత విత్తన చట్టం స్థానంలో కొత్త చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురానుందని, నకిలీ విత్తనాల విక్రయం మరియు రైతులను మోసం చేసే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకునేందుకు నిబంధనలు ఉల్లంఘించే వారికి రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు జరిమానా విధించే ప్రతిపాదనలు కొత్త ముసాయిదాలో ఉన్నాయని వివరించారు. రైతులలో అవగాహన పెంచేందుకు చట్ట ముసాయిదా ప్రతులను వాట్సాప్ ద్వారా పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమాఖ్య అధ్యక్షుడు ముద్దం సంజీవ రెడ్డి మాట్లాడుతూ,..రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ముందడుగు వేయాలని కోరారు. ప్రభుత్వం చెల్లించాల్సిన సన్న ధాన్యం బోనస్ పెండింగ్, అర్హులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని మరియు రైతుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

జిల్లాలో యాసంగి పంటకు 89 మంది రైతులకు సుమారు రూ.1 కోటి 20 లక్షల బోనస్ రాలేదని, ఆ విషయం పై సమావేశంలో డీఏవో చంద్రకళను ప్రశ్నించినట్లు తెలిపారు. సాదా బై నామాలు, రైతు భూముల లో పెండింగ్ లో ఉన్న రెవెన్యూ రికార్డుల సవరణలో జరుగుతున్న అవకతవకలను సరిచేయడం పై కూడా సమావేశంలో విశ్లేషణాత్మకంగా చర్చించారు.

రైతులకు రావాల్సిన బోనస్ మరియు రుణమాఫీ అంశాలపై ఈ నెల 25న ఉదయం 10 గంటలకు సచివాలయానికి వెళ్లి వ్యవసాయ శాఖ మంత్రి కి వినతిపత్రం సమర్పించేందుకు తీర్మానం చేయబడింది. ప్రతి రైతు సంఘటిత భావంతో రావాలని సంజీవ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో లింగాపూర్ తండా సుధాకర్ నాయక్, బండి జగన్నాథం, సింగం ఆంజనేయులు, శేఖర్, భాస్కర్ రెడ్డి, శివరాం రెడ్డి, నర్సింహ రెడ్డి, గౌరీ శంకర్, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, నగేష్ కుమార్, సత్యనారాయణ, ఆంజనేయులు, మల్లా రెడ్డి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐనాపూర్‌లో సీఎం సహాయనిధి చెక్కులు
# అందజేసిన సమాజ సేవకులు ఆశన్న గౌడ్



**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 23):**
దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన పెంటయ్య కి 20,500, మేకల భీమమ్మ భర్త అనంతయ్య కి 60,000, ఈడిగినాగలక్ష్మి కి 29,000, షాహెద్ పాష్‌కి 79,000 అనారోగ్యానికి గురై వివిధ ఆస్పత్రిలో చికిత్స పొంది వారి గ్రామానికి వచ్చిన తర్వాత ఆస్పత్రిలో అయిన ఖర్చులను సమాజ సేవకులు ఆశన్న గౌడ్ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురి చేయించిన 1,88,500 చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ఆశన్న గౌడ్ మాట్లాడుతూ.. వివిధ ఆస్పత్రిలో వివిధ అనారోగ్యాల కారణంగా చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ టి, రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారి ఆర్థిక స్థితిగతులు సక్రమంగా లేకపోవడంతో ఆ విషయాన్ని తెలియజేసి సీఎం సహాయక నిధి చెక్కులు మంజూరు చేసేందుకు కృషి చేసి వచ్చిన తర్వాత గ్రామస్తుల సమక్షంలో వారికి అందజేశారు.

చెక్కులు పొందిన లబ్దిదారులు చాలా సంతోషపడ్డారు. వివిద రోగల బారిన పడిన వారు అధైర్య పడవద్దు అండగా ఉంటామని ఆశన్న గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, రవి గౌడ్, శేషముల వెంకటయ్య, గుడ్ల రాములు, బాలాజీ, ఆనంద్ గౌడ్, నల్ల నర్సింలు,ఎర్ర శ్రీను, పొట్ట రాములు, ఏర్పుల రాములు, రాజు, ఎర్ర రాములు, జంగీర్, నల్ల కృష్ణ బైకాని కృష్ణయ్య,నల్ల రవి పొట్టా వెంకట్,తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 23): మేడ్చల్ డిసిసి అధ్యక్షుడిగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ ను ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్ ఆదివారం బోడుప్పల్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎన్కెపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ...

పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్



పూడూర్, మేజర్ న్యూస్, (నవంబర్ 23):
కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ పేర్కొన్నారు.ఆదివారం మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు ఉచిత చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని తెలిపారు.మహిళ సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,కోటి మంది మహిళలను లక్ష అధికారులు చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారని అన్నారు.18 ఏళ్లు పైబడిన మహిళలందరికీ మహిళా సంఘాల ద్వారా చీరలు పంపిణీ చేయనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంతయ్య, సత్తయ్య ,ప్రవీణ్, సీసీ కృష్ణ, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ పురం కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక..

- హెూరా హెూరీగా సాగిన కాలనీ ఎన్నికలు
- స్థానిక సంస్థల ఎన్నికలను తలపించిన కాలనీ ఎన్నికలు!
- నూతన అధ్యక్షునిగా ఎలిమినేటి జంగారెడ్డి
- ప్రధాన కార్యదర్శిగా త్యాడం భాస్కర్ ఎన్నిక



మేడిపల్లి, మేజర్ న్యూస్(నవంబర్ 23):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సత్యనారాయణ పురం కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు రోడ్ నెంబర్ 10 కమ్యూనిటీ హాల్‌లో ఎన్నికలను నిర్వహించారు.కాలనీలో మొత్తానికి గాను 231 ఓట్లు ఉండగా అందులో 227 పోల్ కాగా అధ్యక్షుడు జంగారెడ్డికి 96 ఓట్లు రాగ ప్రధాన కార్యదర్శి త్యాడం భాస్కర్ 85 ఓట్ల తో విజయం సాధించినట్లు ఎలక్షన్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.అనంతరం నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాలనీవాసుల ఐక్యతతోనే కార్యవర్గం ఏర్పడిందని, కాలనీ అభివృద్ధిలో అండగా ఉంటామని,నిస్వార్థంతో కాలనీ అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన నూతన కమిటీ సభ్యులను పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శిలు మాట్లా డుతూ మా పై నమ్మకంతో తమ అమూల్యమైన ఓటు వేసి ఎన్నుకున్న కాలనీ వాసులకి ఋణపడి ఉంటామని,కాలనీ మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తూ, సమిష్టి నిర్ణయాలతో ముందుకు సాగుతూ కాలనీ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు.



# వార్డు సభ్యుడు నుండి డీసీసీ అధ్యక్షుడిగా ...

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పెద్దేముల్ ధారాసింగ్



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః**
పెద్దేముల్ మండల మాజీ జడ్పీటీసీ ధారాసింగ్ వార్డు సభ్యుడి నుండి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియిమితులాయ్యరు.2089 నుండి 2090 వరకు సివిల్ కాంట్రాక్టర్ , 2088లో పెద్దేముల్ గ్రామ పంచాయతి వార్డు సభ్యులు , 2091 నుండి 2095 వరకు రేషన్ డీలర్ (చౌక దుకాణం),2095 నుండి 2000 వరకు పెద్దేముల్ మండల పరిషత్ అధ్యక్షులుగా, 2001 నుండి 2006 వరకు పెద్దేముల్ జడ్పీటీసీ సభ్యులుగా, 2006 నుండి 2012 వరకు సర్పంచ్‌గా, 2012 నుండి 2019 వరకు పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్‌గా, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, పీసీసీ డెలిగేట్‌తో పాటు రెండు సార్లు జనరల్ సెక్రట్రిగ పనిచేశారు.తాను చిన్న తనం నుండి పార్టీని నమ్ముకోని పనిచేయడంతో అధిష్టానం గుర్తించి జిల్లా అధ్యక్ష్య పీఠాన్ని అప్పగించింది.తనకు డీసీసీ అధ్యక్ష పదవి రావడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్‌రెడ్డి, రామేహన్‌రెడ్డి,ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఫైనాన్స్ కమీషన్ సభ్యుడు రమేష్ మహరాజ్‌తో పాటు తనకు సహకరించిన జిల్లా ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలియచేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తనకు వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఏ నమ్మకంతో పార్టీ పగ్గాలు కట్టబెట్టారో అదే నమ్మంతో కాంగ్రెస్ పార్టీని జిల్లాలో భలోపేతం చేస్తానన్నారు.



## సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న

# గ్రామ పంచాయితీల రిజర్వేషన్లు




**కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 23):**
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయితీల రిజర్వేషన్ల వివరాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో వివరాల ప్రకారం...మండల పరిధిలోని అయోధ్యాపూర్ తాండ ఎస్టీ జనరల్‌కు కేటాయించారు. అలాగే ఉత్తరాస్‌పల్లి, వెంకిర్యాల, భైరంపల్లి గ్రామాలు ఎస్సీ మహిళలకు కేటాయించారు. శ్రీరంగాపూర్, చిన్న ఎల్కిచర్ల, కొందుర్గు గ్రామాలు ఎస్సీ జనరల్‌కు కేటాయించారు.

లాలాపేట్, విశ్వనాథ్‌పూర్ గ్రామాలు బీసీ మహిళకు కేటాయించారు. పర్వతాపూర్, ముట్పూర్ గ్రామాలు బీసీ జనరల్‌కు కేటాయించారు. పాత ఆగిర్యాల, లక్ష్మీదేవునిపల్లి, తంగళ్లపల్లి, మహాదేవ్‌పూర్, ఉమ్మెంత్యాల గ్రామాలు జనరల్ మహిళకు కేటాయించారు. గంగన్నగూడెం, పులుసుమామిడి, ఆగిర్యాల, టేకులపల్లి, రేగడి చిల్కమర్రి, చేరుకుపల్లి గ్రామాలను జనరల్‌కు కేటాయించారని సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుంది.

**ప్రారంభమైన ఆశావహుల ప్రయత్నాలు**
రిజర్వేషన్లు వివరాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుండడంతో, సర్పంచ్‌గా పోటీ చేయాలనుకున్న ఆశావహులు తమ ప్రయత్నాలను ప్రారంభించారు. ఎలాగైనా గెలవాలని, ఇందుకోసం గ్రామంలో ఎవరిని కలవాలి, ఎలా మచ్చిక చేసుకోవాలనే ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. తమ గ్రామంలో మొత్తం ఓట్లు ఎన్ని ఉన్నాయి, ఏ సామాజిక వర్గం వారి ఓట్లు ఎక్కువగా ఉన్నాయి, ఏ వార్డులో ఎవరిని కలవాలి, ఆ వార్డు నుంచి తన ప్యానెల్‌లో ఎవరికి ఆవకాశం ఇవ్వాలి, ఉప సర్పంచ్‌గా ఎవరికి అవకాశం ఇస్తే బాగుందని అంశాలపై చర్చలు ప్రారంభమయ్యాయి. ఏ కులం వారి ఓట్లు ఎక్కువగా ఉన్నాయి, ఆ కులంలో పట్టున్న వారికి ఫోన్లు చేస్తున్నారు. అన్ని పార్టీల నాయకులు తమ ప్రయత్నాలు ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో, తాము పదవులకు దూరంగా ఉన్నామని, ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి, సర్పంచ్ అని పిలిపించుకోవాలని పలువురు ఉవ్విళూరుతున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో తమ మద్దతుదారులను ఎక్కువగా గెలిపించుకొని తమ సత్తాను చాటాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు కూడా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఈ సారైనా ఎలాంటి అటంకాలు లేకుండా, సర్పంచ్ ఎన్నికలు జరుగాలని పలువురు కోరుకుంటున్నారు. ఏది ఏమైనా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎన్నికల కోలాహలం ప్రారంభమైంది.

**నిరాశలో కొంత మంది నాయకులు**
రిజర్వేషన్లు తమకు అనుకూలంగా రాకపోవడంతో కొంత మంది నాయకులు నిరాశకు లోనవుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వారికి రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో, ఇన్ని సంవత్సరాలు గ్రామాల అభివృద్ధికి తమకు తోచిన విధంగా సహకారం అందించామని, కానీ ప్రస్తుతం రిజర్వేషన్ల వల్ల తాము పోటీ చేసేందుకు వీలు లేకుండా పోయిందని వాపోతున్నారు. తమకు సర్పంచ్‌గా పోటీ చేసేందుకు అవకాశం లేకపోవడంతో, ఎలాగైనా తమ అనుచరులను గెలిపించుకోవాలని పలువురు నాయకులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

# రాజ బొల్లారం - అక్బర్జాపేట్ నక్ష రహదారి కబ్జా..!

**● నక్ష రోడ్డుకు ప్రహరీ గోడ నిర్మాణం- గ్రామస్థుల ఆగ్రహం**

**● రెవెన్యూ, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం..!**



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 23):

ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం గ్రామంలో ప్రజా రహదారిపై అక్రమ కబ్జాలు తీవ్ర ఆరోపణలకు దారితీశాయి. రాజ బొల్లారం%-%ఘనపూర్%-%అక్బర్జాపేట్ మూడు గ్రామాలను కలుపుతున్న కీలక నక్ష రహదారిపై కొందరు ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా ప్రహరీ గోడ నిర్మాణానికి పాల్పడుతున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

సర్వే నంబర్లు 374, 375 పరిధిలో ఉన్న నక్ష రహదారిపై జరుగుతున్న ఈ కార్యకలాపాలను ఆపేందుకు గ్రామస్థులు పలుమార్లు విజ్ఞప్తులు చేసినా అధికారులు కనీసంగా స్పందించడం లేదని పేర్కొన్నారు. ప్రజలకు చెందిన రహదారిని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకుంటుండగా ఆక్రమణ దారులకు రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారుల మౌనం సహకరించినట్లు గా ఉందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ని కలసి ఆదివారం వినతిపత్రం అందజేశారు. సమస్యపై అత్యంత సానుకూలంగా స్పందించిన ఎంపీ, తక్షణం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అక్రమ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా రహదారుల రక్షణ కోసం గ్రామస్థులు పోరాటం చేయడం అభినందనీయం అని పేర్కొంటూ, “మీ పోరాటానికి నా సంపూర్ణ మద్దతు ఉంటుంది” అని ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు మెంబర్లు మహంకాళి సురేష్, కోటగిరి నాగరాజు, గ్రామ పెద్దలు గువ్వ రాములు, దేశం నవీన్, సుధాకర్, వీరేష్, గుంటి రవి, వెంకటేష్, నర్సింగరావు, నరేష్, నాగరాజు, నర్సింహా చారి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు -ఎమ్మెల్యే కాలెయాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 23)ః
అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊరెళ్ల వార్డులో ఏర్పుల ఉష, ఆశోక్ నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కళ నెరవేర్చిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదలందరికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మాజీ సర్పంచులు ఎండి. జహంగీర్, పడాల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, నాయకులు కుంచం శివకుమార్, సోషల్ మీడియా ఇంచార్జీ తల్లారం మాణిక్యం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా జరిగిన శాంత్ కుమార్, తనిష్కల వివాహం...

**పెద్ద ఎత్తున హాజరైన వివిధ పార్టీల నేతలు,ఉపాధ్యాయులు**



తాండూరు, మేజర్ న్యూస్(నవంబర్ 23):
తాండూరు పట్టణ సమీపంలోని కందనెల్లి గ్రామం దగ్గర గల జీపీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నాడు జరిగిన శాంత్ కుమార్, తనిష్క(సారిక) వివాహం అంగరంగ వైభవంగా జరిగింది.పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడైన ముద్దీని రాములు కుమారుడైన శాంత్ కుమార్ వివాహం ఘనంగా జరిగింది.శాంత్ కుమార్,తనిష్కల వివాహానికి కాంగ్రెస్,బిఆర్ఎస్, బీజేపీ పార్టీల తోపాటు పలువురు ఉపాధ్యాయలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ పెళ్లి వేడుకల్లో పాల్గొన్న పలువురు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తండ్రి ఐన విఠల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్,పురుషోత్తం రావు,కోట్ పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ అంజయ్య,వైస్ ఛైర్మెన్ నారాయణ రెడ్డి,నేతలు: గోపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలైన శ్రీశైల్ రెడ్డి,నర్సి రెడ్డి,వెంకట్ రెడ్డి తోపాటు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దమర్రి శ్రీ విష్ణు-శివాలయాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతా ...

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్
- ఎన్నికైనా వెంటనే దేవాలయంలో ప్రత్యేక పూజలు
- బిల్వపత్రం మహావృక్షం నాటిన వజ్రేష్



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 23):** ఉద్దమర్రి శ్రీ విష్ణు-శివాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో ఉద్దమర్రి శ్రీ విష్ణు%-%శివాలయంలో స్వామివార్ల దివ్యదర్శనం తీసుకుని ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం ఆలయ ప్రాంగణంలో బిల్వపత్రం మహావృక్షాన్ని నాటారు. ఇటీవల ఆలయ అభివృద్ధికి మంజూరైన రూ.50 లక్షల నిధులతో జరుగుతున్న పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా వజ్రేష్ మాట్లాడుతూ, "మన ప్రాంతంలోని పురాతన దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సాంస్కృతిక పరంపరకు ప్రతీకలు. వాటిని అభివృద్ధి చేస్తే గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం



పెరుగుతుంది. ప్రజల్లో ఐక్యత, సాన్నిహిత్యం మరింత బలపడుతుంది" అన్నారు. ఉద్దెమర్రి శ్రీ విష్ణు%-%శివాలయాన్ని రూపురేఖలు మార్చి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు.

తర్వాత దేవాలయం ప్రాంగణంలో నీటి సంపు ఏర్పాటు కోసం కొబ్బరికాయ కొట్టి ముహూర్తం చేశారు. ఆలయ అర్చకులు వజ్రేష్‌ను శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ, ధర్మకర్తలు బూడిద రవీందర్ గౌడ్, సామల రాజిరెడ్డి, బురిగళ్ల రమేష్, ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు తుంకి రమేష్, సీనియర్ నాయకులు గోనే మహేందర్ రెడ్డి, నేమూరి విష్ణు గౌడ్, బండి జగన్నాథం, అఖిలేష్ రెడ్డి, బస్వారెడ్డి, వెంకట్ రమణ రెడ్డి, నల్ల ప్రభాకర్ రెడ్డి, పెద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, తుంకి వెంకటేష్, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, దోసకాయల నర్సింలు, నవీన్ చారి, దుర్గం ప్రవీణ్, ఏ. లక్ష్మణ్, తిరుపిగళ్ల శ్రీనాథ్, జయల పాండు, పరశురాం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ-సేవ-సత్య మార్గం అనుసరించండి

## జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ

- మేడ్చల్ కలెక్టరేట్‌లో సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 23): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో ఆదివారం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెవెన్యూ అధికారిణి జేవీఎల్బీ హరి ప్రియ భగవాన్ సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,..."ప్రేమ, సేవ, సత్య మార్గం ప్రతి మనిషి జీవితంలో ఉండాలి. జిల్లా ప్రజలందరూ సాయిబాబా బోధనలు ఆచరణలో పెట్టాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి దామోదర్ రెడ్డి, కేలో ఇండియా సైకిల్ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగని మట్టి మాఫియా..!

- అధికార పార్టీ నేతలు • మండల రెవెన్యూ అధికారుల అండతో జోరుగా దందా



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 23):

మేడ్చల్ మండలంలో మట్టి మాఫియా సామ్రాజ్యం విస్తరిస్తోంది. కొంతమంది అధికార పార్టీ నేతలు, మండల రెవెన్యూ అధికారుల అండతో అక్రమార్కులు కొండలు, ప్రభుత్వ భూములను నిర్దాక్షిణ్యంగా కొల్లగొడుతున్నారు. భారీ యంత్రాలతో కొండలను తొవ్వి, ప్రభుత్వ భూముల నుంచి మట్టిని అక్రమంగా రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలిస్తూ విపరీతంగా ముట్టజెప్పుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పగటి వేళల్లో నిరోధాలు ఎదురయ్యే అవకాశం ఉండడంతో, రాత్రి వేళల్లో చీకటిని కవచంగా చేసుకొని దందా సాగిస్తున్నారు. నూతనకల్ పరిధిలోని ఓ ఫామ్‌హౌస్‌కు శనివారం రాత్రి 10 గంటల నుండి తెల్లవారుజాము 3 గంటల వరకు సుమారు 10 ట్రిప్పర్లు మట్టిని నిరంతరంగా తరలించాయి అని స్థానికులు తెలిపారు.



ఈ వ్యవహారం మొత్తం అధికార పార్టీ నేతలు%-%కొంతమంది రెవెన్యూ అధికారుల ప్రత్యక్ష ప్రోత్సాహంతోనే సాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియంత్రణ లేకుండా సాగుతున్న ఈ దందాపై ఎప్పుడు కఠిన చర్యలు తీసుకుంటారో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ రవాణాను వెంటనే అరికట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## మారేపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో...

# 4వ వారంకు చేరిన హన్‌మాన్ చాలీసా పారాయనం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 23)**ః

పెద్దేముల్ మండల మారేపల్లి వీరాంజనేయ స్వామి దేవాలయంలో హన్‌మాన్ పారాయణం అదివారం నాటికి 4వ వారంకు చేరుకుంది. పారాయణంలో చిన్నారులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో హజరయ్యారు. విశ్వహిందు పరిషత్ నాయకులు బాస్కర్ జీ నేతృత్వంలో శ్రీ రాములు, ఆంజనేయ స్వామి చిత్రపటాలకు పూల మాలలు వేసి పూజలు నిర్వహించారు. ఆనంతరం దేవాలయంకు విచ్చేసిన చిన్నారులకు బాస్కర్ జి హన్‌మాన్ చాలీసా విశిష్టతను తెలపుతూ పారాయణం చేశారు.స్వామి వారికి హరతులు నిర్వమించి చిన్నారులకు తీర్థప్రసాదాలు అందచేశారు.మురళీగౌడ్ అల్పాహరం వితరణ చేశారు.



పెద్దేముల్ మండల మారేపల్లి హన్‌మాన్ దేవాలయంలో పారాయణం వినిపిస్తున్న బాస్కర్ ఆచారి



పారాయణంలో పాల్గోన్న చిన్నారులు

# గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకు రిజర్వేషన్లు ఖరారు !

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 23) ఆమనగల్లు మండలంలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఖరారైన రిజర్వేషన్ల ను అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు గాను ఆకుతోటపల్లి, కొత్త కుంట తండా, సింగంపల్లి సర్పంచ్ స్థానాలు జనరల్ కు, చెన్నంపల్లి, మేడిగడ్డ, సీతారాం నగర్ తండా జనరల్ మహిళకు, చింతలపల్లి, పోలేపల్లి ఎస్సీ జనరల్, శెట్టిపల్లి ఎస్సీ మహిళ కు, రాంనుంతల, శంకర్ కొండ తండా ఎస్టీ జనరల్, కోనాపూర్, మంగళపల్లి ఎస్టి మహిళలకు కేటాయించారు. ఇలా ఉండగా ప్రకటించిన రిజర్వేషన్ల లో బీసీలకు ఒక్క సర్పంచ్ స్థానాన్ని రిజర్వ్ చేయకపోవడం పట్ల బీసీ సంఘాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి.

## నాలుగేళ్ళ బాలిక కిడ్నాప్ కేసును 24 గంటల్లోనే ఛేధించిన గోల్కొండ పోలీసులు...





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో కిడ్నాప్‌కు గురిఅయిన ఓ నాలుగేళ్ళ బాలిక కిడ్నాప్ కేసును చేధించి,కేవలం 24 గంటల్లోనే కిడ్నాప్‌ను చేధించి,ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన ఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చేటుకుంది. ఈ కేసుకు సంబంధించి, ఆదివారం టోలిచౌకీ డివిజన్ కార్యాలయంలో సౌత్ వెస్ట్ జోన్ అడిషనల్ డి.సి.పి. కృష్ణాగౌడ్ ప్రత్యేకంగా టోలిచౌకి డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ సమక్షంలో,గోల్కొండ ఇన్‌స్పెక్టర్ సైదులతోకల్సి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిడ్నాపర్ల కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెళ్ళడించారు. నసీమ్‌బేగంకు చెందిన నాలుగేళ్ళ కూతురు సఫీయా బేగం ఈనెల 21వ తేదిన మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో నానమ్మ ఇంటికివెళ్ళుతున్నట్లు చెప్పి వెళ్ళిన బాలిక ఇంటికి చేరకపోవడంతో,కంగారు పడిన బాలిక తల్లి అదే రోజు సాయంత్రం గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. బాలిక కేసును నమోదు చేసుకున్న గోల్కొండ పోలీసులు బాలిక ఆచూకిని కనుగొనేందుకుగాను ఏకంగా 9 పోలీసు బృందాలను రంగంలోకి దింపి,అన్ని సి.సి.కెమెరాలను పూర్తిగా పరిశీలించడం జరిగిందన్నారు. తమ పోలీసు ధర్యాప్తులో హాకీంపేట్‌కు చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ ఫయాజ్(25),మాజీ భార్య సమ్‌రీన్ బేగం (23)లు కల్సి నాలుగేళ్ళ బాలికను కిడ్నాప్‌కు పాల్పడిన దృశ్యాలు సి.సి.కెమెరాల్లో బయటపడడంతో తమ పోలీసులు వారిని గుర్తించి,వారిద్దరి నుంచి నాలుగేళ్ళ బాలికను తమ ఆధీనంలోకి తీసుకుని,వారిద్దరిని అరెస్టు చేసి,వారివద్దనుంచి బాలిక బట్టలు,ఓ ఆటో, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని,మేజిస్ట్రేట్‌ముందు హాజరుపర్చి రిమాండ్‌కు పంపినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ కేసును టోలిచౌకి డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ పర్యవేక్షణలో, గోల్కొండ ఇన్‌స్పెక్టర్ సైదులు ఆధ్వర్యంలో కేసును ఛేధించి, బాలికను క్షేమంగా బాలిక తల్లికి అప్పగించారు. బాలిక కిడ్నాప్ కేసును ఛేధించడంలో ఎస్.ఐ. కె. రాము నాయుడు,డి.ఎస్.ఐ. ఆంజనేయులుతోపాటు పోలీస్ సిబ్బంది కీలక పాత్రను పోషించారు.

## భగవంతుని ఆశీస్సులతో త్వరలో కోలుకుని ప్రజాసేవకు పునరంకితం కావాలి : ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



దుండిగల్ మేజర్ న్యూస్ :భగవంతుని ఆశీస్సులతో త్వరలో కోలుకుని ప్రజాసేవకు పునరంకితం కావాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఇబ్రహీం ఖాన్ కలిసి పరామర్శించారు. 125 గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ ఏ కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇబ్రహీం ఖాన్ గత కొన్ని రోజుల క్రితం గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు ఆదివారం ఇంబ్రహీంఖాన్ ను వారి నివాసంలో కలిసి పరామర్శించారు. సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. ఇబ్రహీంఖాన్ ను పరామర్శించిన వారిలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ కు చెందిన పలువురు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఐస్ బర్గ్ నూతన ఔట్ లెట్ ప్రారంభించిన తనికెళ్ళ భరణి

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : దేశంలోనే మొట్ట మొదటి, ఏకైక ఆర్గానిక్ క్రీమరీ ఐస్ బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ కంపెనీ కొత్త ఔట్ లెట్ ను సినీ నటుడు తనికెళ్ళ భరణి చేతులమీదుగా ఘనంగా ప్రారంభించినట్లు ఐస్ బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ ఫౌండర్ సుహాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేవలం ఆదాయాన్ని మాత్రమే చూడకుండా ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపి ఐస్ బర్గ్ ఆర్గానిక్ ను అందుబాటులోకి తేవడం సంతోషకరమని సీనియర్ నటులు తనికెళ్ళ భరణి అభినందించి, మరిన్ని ఔట్ లెట్లు ప్రారంభించాలని ఆకాక్షించారని తెలిపారు. హైదరాబాద్ లో రాబోయే 2, 3 నెలల్లో మరిన్ని స్టోర్లు మొదలు పెడతామని, విజయవాడతో పాటు సౌత్ ఇండియా మొత్తం విస్తరించే ప్రణాళికతో ఉన్నట్టు తెలిపారు. కస్టమర్ల ఆదరణ తమపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు వివాహాది శుభాకార్యాలకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వివాహ బంధంతో ఒకటై, ఒకరి సంతోషాన్ని మరొకరు పంచుకుంటూ, కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ నిండు నూరేళ్లు అన్యోన్యంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ శ్రీ చిత్తరమ్మ గుడి దర్శనం, అలాగే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయం : నర్సారెడ్డి భూపతి రెడ్డి

దుండిగల్ మేజర్ న్యూస్ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు సైనికుల్లా పని చేయాలని నర్సారెడ్డి భూపతి రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన వజ్రేశ్ యాదవ్ ని మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో వజ్రేష్ యాదవ్ కి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, మల్లేష్ యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఇబ్రహీం, రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ ఒబిసి డిపార్ట్మెంట్ భరత్ గౌడ్, అంజి ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొడంగల్‌కు రానున్న సీఎం ఎ.రేవంత్‌రెడ్డి

### సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన వికారాబాద్, నారాయణపేట కలెక్టర్‌లు



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 23):రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సోమవారం కొడంగల్‌కు రానున్నారు. హైదరాబాద్ నుంచి నేరుగా కొడంగల్‌కు చేరుకొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయున్నారు. ఇప్పటికే కొడంగల్ నియోజకవర్గంలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో హరే రామ, హరే కృష్ణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అల్పాహారం అందిస్తుండగా మధ్యాహ్న భోజనం అందించేందుకు అక్షయ పాత్ర ముందుకొచ్చింది. దీంతో కొడంగల్ పట్టణ శివారులోని ఎన్కెపల్లి గేటు సమీపంలో అక్షయ పాత్ర గ్రీన్‌ఫీల్డ్ కిచెన్ షెడ్డుకు శంకుస్థాపనతో పర్వువల్‌గా రూ.10300.00తో కొడంగల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభలో మాట్లాడనున్నారు. సీఎం పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన సీఎం ఎ.రేవంత్‌రెడ్డి కొడంగల్ పర్యటన నేపథ్యంలో ఆదివారం వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్‌లు ప్రతీక్‌జైన్, సిక్తా పట్నాయక్, ఎస్పీ మెహ్రా మిశ్రా, సీంవో అధికారి వాసుదేవరెడ్డి, ఆర్‌అండ్‌బీ, విద్యుత్ శాఖల అధికారులు కొడంగల్‌లో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సదుపాయం, తాగునీరు, మొబైల్ టాయిలెట్స్, వీఐపీ పార్కింగ్, బారికేడ్స్ తదితర ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## విద్యాసంస్థల తరలింపుకు నిరసనగా కొడంగల్ స్వచ్ఛంద బంద్

- నేడు కొడంగల్ బంద్‌లో ప్రతీ ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలి
- కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 23): కొడంగల్‌కు మంజూరైన మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటేడ్ గురుకులాలు ఇతర ప్రాంతాలకు తరలింపును నిరసిస్తూ సోమవారం కొడంగల్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ కో కన్వీనర్‌లు జీ.సురేశ్‌కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, యు.రమేశ్‌బాబు, ఎస్‌ఎం.గౌసన్, రవినాయక్, భీమరాజు అన్నారు. ఆదివారం వారు కొడంగల్‌లో విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లిలో మెడికల్ కళాశాల, పాత కొడంగల్‌లో ఇంటిగ్రేటేడ్ గురుకులాల ఏర్పాటుకు శంకుస్థాపన చేసి ఇతర ప్రాంతాలకు తరలించడం సరైంది కాదన్నారు. విద్యాసంస్థల తరలింపుతో ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. కొడంగల్ పేరు వాడుకొని ఇతర ప్రాంతాలకు విద్యాసంస్థలను తరలించడం సమంజసం కాదన్నారు. ఇందుకు నిరసనగా సోమవారం కొడంగల్ స్వచ్ఛంద బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. బంద్‌లో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## ఇప్పటి నుండి గిస్మాట్ కాదు - అధికారికంగా జిస్మాత్ అని స్థాపకుడు ధర్మ మహేష్ భావోద్వేగంగా ప్రకటన

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రఖ్యాత బ్రాండ్ గిస్మాట్ ఇప్పుడు కొత్త గుర్తింపుతో జిస్మాత్ గా ముందుకు సాగు తున్నట్లు ఆయన తెలియ జేశారు. ఈ ప్రత్యేక మార్పు ఒక హృద యాన్ని కదిలించే కారణంతో జరిగింది. ఈ రోజు ఆయన కుమారుడు జగద్వాజ యొక్క 2వ పుట్టినరోజు. ఆ సందర్భాన్ని గౌరవించేందుకు, ఆమీరపేట్ బ్రాంచ్‌ను నూతన బ్రాండ్ పేరు జిస్మాత్ గా ఆవిష్కరించారు.